విద్యార్థులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండలంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కొందరు పేదలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాచగోర్ల వెంకట సుశీల పిచ్చయ్య ఆర్థిక సాయం అందించారు. మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి లోకేష్‌కు నెల నెల మందులకు అయ్యే 12 వేల రూపాయలు అందించారు. జీవిత కాలం అతనికి అయ్యే మందుల కర్చు తప్పక అందిస్తా అంటూ హామీ ఇచ్చారు. సంగంతాండా గ్రామంలో తల్లితండ్రులు లేని పేద విద్యార్థులకు, పిల్లలు ఆర్థిక సహాయం అందిచారు. ఈ కార్యక్రమాలలో యువజన సంఘం అధ్యక్షుడు కోటీ, సంఘంతాండ వెంకటేశ్వర నాయక్, బీసీ సెల్ నాయకులు అచ్చయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

విద్యార్థినులకు శాస్త్రీయ దృక్పథం ఉండాలి

విశాలాంధ్ర-కంభం : పాఠశాల విద్యార్థినుల అభ్యసన నైపుణ్యాలపై పట్టు సాధించడంతోబాటు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని కాంప్లెక్స్ చైర్మన్ కె.శార్వాణి పేర్కొన్నారు. స్థానిక బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థినుల వ్రాత నైపుణ్యాలను, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను సౌకర్యాలను వీక్షించారు. నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక పరీక్షల ఫలితాలపై ఆరా తీశారు. బాలికా విద్య ఆవశ్యకతను వివరిస్తూ బాలికలు చదువుతోపాటు సామాజిక స్పృహ, సంస్కార శైలిని కలిగివుండాలి హితవు పలికారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలను అధిరోహించగలరని తెలుపుతూ విద్యా విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.చాముండేశ్వరి, సిఆర్పీ రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌ను సన్మానించిన సర్పంచ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : స్పెషలాఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అర్జున్ నాయక్‌ను వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, ఎంపీడీవో సుకుమార్ శుక్రవారం సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ వెలిగండ్ల పంచాయతీలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లామని పరిష్కారం చూపించాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు తాతపూడి నాని పాల్గొన్నారు.

సీపీఐ పోరుబాట ధర్నాను జయప్రదం చేయండి

- జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి
- టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలి
- సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పీవీఆర్ చౌదరి

విశాలాంధ్ర-ఒంగోలు : టిడ్కో గృహాలు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, జగనన్న కాలనీ ఇంటి నిర్మాణానికి లక్షలు ఇవ్వాలనే డిమాండ్లతో ఈ నెల 6వ తేదీన ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించే సీపీఐ పోరుబాట ధర్నాలో లబ్ధిదారులు, బాధితులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. పివిఆర్ చౌదరి మాట్లాడుతూ పెరిగిన నిర్మాణ వస్తువుల ధరలకు అనుగుణంగా జగనన్న కాలనీ గృహ నిర్మాణాలకు ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ.1.80 లక్షలతో కేవలం బేస్ మెట్లు కూడా వేసుకునే పరిస్థితి లేదన్నారు. ఇంటి నిర్మాణానికి అవసర మయ్యే సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఇసుక, కంకర, కిటికీలు, తలుపులు ధరలు పెరగడంతో పాటుగా కూలీల ధరలు కూడా బాగా పెరిగాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ. 1.80 లక్షలను రూ.5 లక్షలకు పెంచాలని అన్నారు. అలాగే టిడ్కో గృహాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. గత మూడున్నర సంవత్సరాల కాలంగా అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలు నిర్మాణాలు వైపు ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన కారణంగా ఆ గృహాలు నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలు గా మారాయి అన్నారు. పాములకు విష జీవులకు నిలయాలుగా మారాయి అన్నారు. అలాగే జగన్ అన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు ఇప్పటికీ కల్పించకపోవడం దారుణం అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సిపిఐ పోరుబాటలో భాగంగా ఈనెల ఆరవ తేదీన కలెక్టరేట్ల వద్ద నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలి అన్నారు. అలాగే ఫిబ్రవరి 22న విజయవాడలో సిపిఐ పోరుబాట కార్యక్రమాన్ని లబ్ధిదారులతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సిపిఐ ఒంగోలు నగర సీనియర్ నాయకులు ఎస్ డి సర్దార్ మాట్లాడుతూ జగనన్న కాలనీలకు రూ.5 లక్షల కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మెరుగైన వైద్యం జగనన్న లక్ష్యం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ప్రజలకు మెరుగైన వైద్యం అందిచ డమే జగనన్న లక్ష్యం అని రాష్ట్ర పురపాలక ప్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని అన్న సముద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మంత్రి సురేష్‌కు నాయకులు, ఆరోగ్య శాఖ అధికారులను పూలమాల, శాల్వాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సురేష్ ఆరోగ్య కేంద్రం శిలాఫలకం వద్ద, ముఖద్వారం వద్ద వున్న రిబ్బన్‌ను నాయకులతో కలిసి కత్తిరించి ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రం లోపల వున్న ప్రతి గదిని పరిశీలించారు. అనంతరం ప్రగణంలో ఏర్పాటు చేసిన సమావేశంనకు మండల జడ్పీటీసీ మాకం జాన్‌పాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కొంతమంది జిల్లా, మండల నాయకులు మాట్లాడారు. అందులో జిల్లా బీసీ నాయకులు రాచగొర్ల వెంకట పిచ్చయ్య మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అవసరం అయ్యే త్రిపురాంతకం వైద్యశాలను పెంచాలని మంత్రిని విన్నవించారు. ఇప్పటి నుండి అయినా ఇక్కడ పనిచేసే డాక్టరుల ను ఇక్కడ ఓ వైద్యశాల వుందని తెలిసేలా పని చేయాలని సూచిం చారు. అనంతరం యంపిపి కోట్ల సుబ్బారెడ్డి మాట్లా డుతూ దూపాడు వైద్యశాలను కూడా ఆధునీకరించాలని సూచిం చారు. మంత్రి సురేష్ మాట్లా డుతూ మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్య లక్ష్యం అని అన్నారు. మారుమూల ప్రాంతాల ప్రజలు వైద్యం విషయంలో ఇబ్బందులు కలుగకుండా వుండేలా చేసేందుకే ఇక్కడ 1 కోటి67 లక్షలతో ఈ ఆధునాతన ఆరోగ్య కేంద్రం నిర్మించారని అన్నారు. గతంలో వైద్యం అందక అనేకమంది ప్రజలు ఇబ్బంది ఎదుర్కొన్నారు,అది గమనించిన జగన్ ప్రతి మారుమూల ప్రాంతంలో వైద్య కేంద్రం నిర్మించడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో ఏళ్ళు అవుతున్న కేవలం 11 వైద్య కళశాల నిర్మించారు. అయితే వైయస్సార్ ప్రభుత్వ వచ్చిన వెంటనే 3 సంత్సర కాలంగా 15 వైద్య కళాశాలలు నిర్మించిన ఘనత మాప్రభుతానిదే అన్నారు. దోర్నాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, యార్రగొండపాలెంలో 100 పడకల ఆసుపత్రి,మారుమూల ప్రాంతా లు అయిన అన్నసముద్రం, పాలుట్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించామని అన్నారు. 1000 రూపాయలు దాటితే పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం వర్తిస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి మంచి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వాన్ని మరల ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని, రాజ్యలక్ష్మి, డాక్టర్ కరున్ కుమార్, స్నేహ, సర్పంచ్ వంకాయల పాటి వెంకటరమణ, మండల వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ పోలిరెడ్డి, కో కన్వీనర్ ఎల్లారెడ్డి, యువ జన నాయ కులు కోటీ, ఎస్సీ సెల్ నాయ కులు రాజు, వెంకటేశ్వర్లు, మరికొందరు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఏపీఎంగా జయరాజ్

విశాలాంధ్ర - శింగరాయకొండ : డిఆర్‌డిఏ ఎపిఎంగా డి.జయరాజ్‌ను నియ మిస్తూ సెర్ప్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం కంభం ఎపిఎంగా ఉన్న జయరాజ్‌ను శింగరాయ కొండకు బదిలీ చేశారు. ఎపిఎంగా జయరాజ్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు.

భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి జ్ఞానోపదేశం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శ్రీ స్వరూపానంద సరస్వతి ఆధ్వర్యంలో రూపొందిన భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి జ్ఞానోపదేశం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. పామూరులోని దారపనేని క్యాంపు కార్యాలయానికి శుక్రవారం విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి శ్రీ స్వరూపానంద సరస్వతి బహూకరించిన దుశ్శాలువతో సన్మానించి భగవద్గీతలు ఆరు పుస్తకముల ద్వారా ధర్మ సంరక్షణ, దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణ గురించి ఎన్నో సూక్తులు భగవద్గీతలో ఇమ్మిడి ఉన్నాయని ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించి మంచి మార్గంలో పయనించాలని దారపనేని సూచించారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి భగవద్గీతను చదవడం వలన మంచి మార్గానికి, మంచి ఆలోచనలకు ఒక స్పూర్తిదాయకం లభిస్తుందని మనసుకు ఆనందం ఆహ్లాదం కలుగుతుందని ఇటువంటి భగవద్గీత శ్రీ స్వరూపానంద సరస్వతి ద్వారా లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందని మేకపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గాజులపల్లి వెంకటరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద అలవలపాడు పెట్రోల్ బంక్ సర్కిల్లో స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, వ్యవసాయ కూలీల పనుల నిమిత్తం ఆటోల్లో పరిమితికి మించి కూలీలను ఎక్కిస్తున్నారని అంతేగాక డ్రైవర్ల పక్కన నలుగురు కూలీలను ఎక్కించి ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తూ ఇబ్బందులు కొని తెచ్చుకుంటున్నారని అలా కాకుండా తక్కువమంది ప్రయాణికులను కూలీలను ఎక్కించుకొని సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. అలా కాకుండా పెద్ద పెద్ద శబ్దాలతో టేప్ రికార్డులు సౌండ్ బాక్సులు పెట్టుకుని నిర్లక్ష్యంగా ఆటోలు నడిపిన ఎడల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగు తుందని హెచ్చరించారు. అనంతరం ఆటోలలోని కూలీలకు సూచనలు సలహాలు తెలియజేశారు. ఎస్సై నాగేశ్వరరావు వెంట హోంగార్డు శ్రీను తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌తో ప్రాణం కాపాడొచ్చు

విశాలాంధ్ర-ఒంగోలు : సీపీఆర్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చని జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ పేర్కొన్నారు. ఏఆర్ పోలీస్ సిబ్బందికి రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ "డీ మొబలైజేషన్ " కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆర్మడ్ రిజర్వు పోలీసు అధికారులు, సిబ్బందికి కార్డియో పల్మనరీ రిసక్సిటేషన్ (సీపీఆర్), వివిధ ప్రథమ చికిత్స విధానాలపై డెమోల ద్వారా అవగాహన కల్పించారు. హార్ట్ ఎటాక్ లక్షణాలు ఏ విధంగా ఉంటాయి, అకస్మాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు తక్షణమే అందించాల్సిన ప్రథమ చికిత్స విధానాలపై జిల్లా పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి సిబ్బందికి వివరించారు. అనంతరం సంఘమిత్ర హాస్పిటల్‌కు చెందిన సిపిఆర్ ఎమర్జెన్సీ టెక్నీషియన్స్, సీపీఆర్ ఏ విధంగా చెయ్యాలో సిబ్బందికి డెమో ద్వారా అవగాహన కల్పించారు. గుండెపై ఒక క్రమ పద్ధతిలో ఒత్తిడి కలిగించేలా చేసే పద్ధతినే సీపీఆర్ అంటారన్నారని, గుండె ఆగిపోయిన వ్యక్తిని సమతలంగా నేలపై పడుకోబెట్టి ఛాతిపై రెండు చేతులు ఉంచి గట్టిగా పుష్ చేస్తూ సిపిఆర్ ప్రక్రియ చేయాలని, ఒక నిమిషానికి 100 నుండి 120 కంప్రెషన్స్ వరకు చేయాలని, మధ్యలో ప్రతి 30 కంప్రెషన్స్‌కు ఒకసారి కృత్రిమ శ్వాస నోటి ద్వారా అందించాలని, ఇలా సిపిఆర్ చెయ్యటం ద్వారా గుండె ఆగిపోయిన వ్యక్తికి అంబులెన్స్ వచ్చే వరకు లేక మెడికల్ హెల్ప్ అందేవరకు ప్రాణాలతో ఉండగలరని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదంకు గురై తలకు గాయం జరిగి రక్తస్రావం జరిగినప్పుడు, ఎముకలు విరిగినపుడు, చిన్న పిల్లలు కాయిన్స్ మింగినప్పుడు, నీటిలో మునిగిపోయి/విషం తాగి అపస్మారక స్థితిలో ఉన్న సందర్భాల్లో ఆసుపత్రికి తీసుకువెళ్ళేలోపు అందించాల్సిన ప్రథమ చికిత్స పద్ధతులపై ఏఆర్ సిబ్బందికి డెమోల ద్వారా చూపించి వారు కూడా చేసేలా శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ సిఓఓ హరికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు, ట్రైనింగ్ సెషన్‌లు నిర్వహించటానికి రమేష్ సంఘమిత్ర ఎల్ల వేళలా ముందుంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుమంత్, క్వాలిటీ మేనేజర్ కలపాల కిరణ్‌కుమార్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఇన్‌చార్జ్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్‌ను పరిశీలించిన పీడీ

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని మసీదు సెంటర్లో ఉన్న మహిళా మార్ట్‌ను పీడీ బాబురావు శుక్రవారం పరిశీలించి సేల్స్ మేనేజర్ సునీతను వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాబురావు మాట్లాడుతూ ప్రజలకు డ్వాక్రా మహిళలు మహిళా మార్ట్ గురించి జనాలకు వివరించాలని సేల్స్ బాగా పెరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్క డ్వాక్రా మహిళలు ఈ షాపింగ్ మాల్‌లో కొనే విధంగా ప్రజలకు అవగాహన కలిగించే విధంగా తక్కువ ధరకే అందుతాయని ప్రజల్లో అవగాహ కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంట సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మారెడ్డిపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామం నందు శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షులు కుందురు బ్రహ్మారెడ్డి అధ్యక్షతన ఇదేం ఖర్మ అనే ప్రోగ్రాంని ప్రారం భించడం జరిగింది. సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం తిరుగుబాటు రావాలని ఆయన అన్నారు. అలానే రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.అలానే వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పెంచిన ధరలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలపార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య రాయ వెంకటేశ్వరరెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, సర్పంచ్ కూడలి దశరథ, అరుణ, కూడలి రోశయ్య, గాయం కృష్ణారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, ముక్కు శ్రీనివాసులురెడ్డి,వేలూరి శ్రీనివాసరెడ్డి, కూడలి ఆదినారాయణ, చెంచయ్య, చిన్నయ్య, పెద్ద ఓబయ్య, అశోక్, ఆదినారాయణ, బాలయ్య, చెన్నయ్య, పెద్ద వెలుగొండయ్య, మరియు తిమ్మారెడ్డిపల్లి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పాతూరులోని అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కిడారి సందీప్ కుమార్ తనిఖీ చేశారు. అంగన్‌వాడి కేంద్రములో చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడి అంగన్వాడిలో అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలను చేశారు. ఆర్డీవోతో పాటు ఐసిడిఎస్ సిడిపిఓ వై సంగీతలక్ష్మి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని ఒంగోలు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రమేష్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని గుమ్మలంపాడులో శుక్రవారం జరిగిన గ్రామ వ్యవసాయ సలహామండలి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితుల్లో కంది పంటను ఆశించు పురుగులు తెగుళ్ల వాటి సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. తొలుత గ్రామంలో శనగ కంది పంటలపై ఆశించే చేడలను పరిశీలించారు. అనంతరం ఈ పంటల నమోదును పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారిణి పి.పావని మాట్లాడుతూ చిరు ధాన్యాల వైపు రైతులు ఆసక్తి చూపాలని కోరారు. సమావేశంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు బొక్కిసం శివరామయ్య గ్రామ సర్పంచి షేక్ పాశ్చాసాహెబ్ గ్రామ వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మొలకలపల్లి సుబ్బారావు గ్రామ కార్యదర్శి ఎస్ ప్రతాప్ కుమార్ ఏఈఓ సుబ్బారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు సైన్స్‌ఫెయిర్

సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ రామణ మహాలక్ష్మి

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని మార్కాపురం డిప్యూటీ డిఈఓ చంద్రమల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రధాన ఉపాధ్యాయులు చింత విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ రామణ మహాలక్ష్మి ప్రారంభించారు. జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలుగు తీసేందుకు సైన్స్ వేరు ఉపయోగపడుతుందని వారన్నారు. ఎంతోమంది మేధావులు సైన్స్ ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారన్నారు. మండలంలో 80 ప్రాజెక్టులు ఈ సైన్స్ ఫెయిర్‌కి వచ్చిన అందరం అందులో ఏకో ఫ్రెండ్లీ మెటీరియల్, హైడ్రాలిక్ వాల్యూమ్ ప్రెషర్ కేఏన్పురం, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, కేజీబీవీ విద్యార్థులు, సాఫ్ట్వేర్ యాప్స్, ఎన్విరాన్మెంట్ గ్లోబల్ వార్మింగ్ వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మ్యాథమెటికల్ మోడల్స్ పిఎన్వరం పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, మాజీ జెడ్పిటిసి రామణ తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, తాతపూడి సురేష్ బాబు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనా దేవి, గురు ప్రసాద్, కొండమ్మ, సైతం శ్రీనివాస్‌రెడ్డి, సీఏంఓ రాజాల కొండారెడ్డి, ఎంఈఓ దాసు ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, బొబ్బ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించిన అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుక్రవారం పరిశీలించారు. మున్సిపాలిటీలో 11,12వ వార్డులోని టకారిపాలెం, దేవాంగ నగర్, మంగలిమాన్యం ప్రాంతాల్లో పర్యటించారు. చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి డ్రై నేజి కాలువలు, సి.సి రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు రాక పోకలకు అంతరాయం కల్గుతుందని వార్డు ప్రజలు తెలుపగా 15వ ఆర్థిక నిధుల నుండి సి.సి రోడ్లు, డ్రై నేజి కాలువలు మంజూరు చేయడం జరిగింది. మంజూరైనా సి సి రోడ్స్ మరియు డ్రైనేజీ నాణ్యత లోపం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. వార్డులలో మౌలిక వసతులు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ఫ్రై డే - డ్రై డే కార్యక్రమంలో పాల్గొని పలు గృహాలను సందర్శించి ప్రజలకు దోమల వ్యాప్తి నివారణకు అవగాహన కల్పించారు. మురుగు నీరు నిలువ ఉన్న ప్రాతాలలో ఆశ వర్కర్లచే ఆయిల్ బాల్స్ వేయించారు. 12 వార్డు కౌన్సిలర్ శ్రీరామ సతీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద చదువులకు పేదరికం అడ్డురాకూడదు

జాయింట్ కలెక్టర్ ఎం.అభిషేక్ కిషోర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విదేశాలలోని ప్రముఖ విద్యాసంస్థలలో పెద్ద చదువులు చదువుకోవడానికి పేదరికం అడ్డురాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తోందని జాయింట్ కలెక్టర్ ఎం.అభిషేక్ కిషోర్ అన్నారు. ఈ దిశగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. నార్త్, ఈ.బి.సి. విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన "జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంలో భాగంగా 2022-23 విద్యా సంవత్సరానికి మొదటి విడత విధులు విడుదల సందర్భంగా శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రకాశం జిల్లా నుంచి జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులైన విద్యార్థులకు బ్యాంకు చెక్కులను వీరు అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ టాప్-100 క్యూఎస్. ర్యాంక్ విశ్వవిద్యాలయాలలో ప్రవేశం పొందిన ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు, మిగిలిన వారికి గరిష్టంగా రూ.కోటి వరకు ఎంతైతే అంత వంద శాతం ట్యూషన్ ఫీజును ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చేస్తుందన్నారు. టాప్ 101-200 క్యు.ఎస్. ర్యాంకులు పొందిన యూనివర్సిటీలలో ఎంపికైన ఎస్.సి, ఎస్.టి., బి.సి. మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ.75 లక్షల వరకు వంద శాతం ట్యూషన్ ఫీజును ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇక మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ.50 లక్షలు లేదా ట్యూషన్ ఫీజులో 50 శాతం ఏది తక్కువ అయితే దానిని చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పూర్తి పారదర్శకతతో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా నుంచి ఐదుగురు విద్యార్థులు ఈ పథకం క్రింద లబ్ధిపొందినట్లు చెప్పారు. వీరిలో ఒకరు ఎస్.సి. నలుగురు ఈ.బి.సి. విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. తొలివిడతలో భాగంగా వీరి తల్లుల బ్యాంకు ఖాతాలలో రూ.38,93,250 లను ప్రభుత్వం జమచేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ సహాయాన్ని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు. వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి లక్ష్మానాయక్, బి.సి. సంక్షేమ అధికారి మంజులాదేవి, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, దివ్యాంగుల సంక్షేమ అధికారి అర్చన, మైనార్టీ సంక్షేమ అధికారి ఝాన్సీ, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు బిడ్డకు విదేశీ విద్య

పేరు బెల్లం గిరిప్రసాద్. మాది పొన్నలూరు మండలం రావులకొల్లు గ్రామం. మానాన్న వ్యవసాయ పనులు చేస్తుంటారు. అమ్మ గృహిణి. నేను ఉన్నత విద్యావంతునిగా ఎదగాలని మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారు. కానీ ఆర్థిక స్థోమత లేదన్నారు.

ఉపాధి పనులు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి

విశాలాంధ్ర-పర్చూరు: ఉపాధి హామీ పనులు రైతులకు ఉపయోగార్ధంగా ఉండాలని డ్వామా పీడీ శంకరనాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని నాగులపాలెం, నూతలపాడు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులలో నాణ్యత ఉండాలని, సమయపాలన, కొలతలు సక్రమగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తడిచెత్త, పొడిచెత్త కేంద్రాలను సందర్శించి, వర్మీ కంపోస్టు రైతులు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీరివెంట ఎంపిడిఓ లక్ష్మీదేవి, ఏపీఓ బుల్లియ్య, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

వధువును ఆశీర్వదించిన గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని నల్లగట్ల గ్రామానికి చెందిన పొట్లేటి పోలిరెడ్డి కుమారుడు రిసెప్షన్ సందర్భంగా పట్టణంలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా శుక్రవారం హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, సురేష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

10తరగతి విద్యార్థులకు పరీక్ష, అట్టలు పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : వాసవి క్లబ్ గిద్దలూరు రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో భవనాశి అంజనేయులు సామాగ్రికి ఆర్థిక సహాయం అందజేశారు. గిద్దలూరులోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష అట్టలు, స్కేల్స్, పెన్నులు పంపిణీ చేశారు. వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సూరే నాగేశ్వరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

కంటి జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి : విద్యార్థినులు చిన్నప్పటి నుండి మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తూ కంటి జాగ్రత్తలు తీసుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు రోటరీ క్లబ్ మరియు హైదరాబాదు మన ఫ్రెండ్‌షిప్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం,పి.వి రాఘవరావు మాట్లాడుతూ దాతలు ఉచితంగా పంపిణీ చేసిన కళ్ళ అద్దాలను సక్రమంగా వినియోగించుకొని చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ పేరం సుధాకరరెడ్డి,దాతలు గొంగటి సంజీవరెడ్డి, బెల్లంకొండ అంకమ్మరావు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల తనిఖీ

విశాలాంధ్ర-అద్దంకి : లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ బాపట్ల జిల్లా పి,లల్లీ శుక్రవారం అద్దంకిలో పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. వినియోగదారులకు కొలతలలో తేడాలు లేకుండా పెట్రోల్, డీజిల్ పోయాలని యజమానులకు ఆమె సూచించారు. తేడాలు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాధారణ తనిఖీలలో భాగంగానే పెట్రోల్ బంకులను తనిఖీ చేసినట్లు లిల్లీ తెలిపారు.

దర్శి మాజీ ఎమ్మెల్యే పాపారావును కలిసిన వేణుబాబు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని కొర్రపాటి వారిపాలెం గ్రామానికి చెందిన ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా నియమించబడిన గొల్లపూడి వేణు

బాబు శుక్రవారం దర్శి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చియ్యలను మర్యాద పూర్వకంగా కలిశారు. గొల్లపూడి వేణుబాబు తనకు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతా భావంతో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావుకు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్యలకు శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి ఎస్ కొండారెడ్డి, దర్శి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ కొర్రపాటి రామయ్య, కొర్రపాటివారిపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మినేని లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కొర్రపాటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను కాపాడెదెవరు

- యథేచ్ఛగా వాగుపై కట్టడాలు
- అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోని వైనం
- అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గిన యంత్రాంగం

వాగుపై కల్వర్టు నిర్మిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల కేంద్రమైన వెలిగండ్లలో కొన్ని సంవత్సరాల నుండి ఉన్న వాగును కొంతమంది దళారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు రోడ్డుకు పక్కన ఉన్న పొలాల నుండి వచ్చే వాగును పూడ్చేందుకు సిద్ధమై కంకర ఇసుక సిమెంట్ వేసి ఉన్న వాగును కాస్త చిన్న కాలవలాగా మార్చి పెద్ద మొత్తంలో వ్యాపారం చేసేందుకు సిద్ధమవు తున్నారు. ప్రభుత్వ అధికారులు వచ్చే పోయే రహదారి అయినప్పటికీ చూస్తూ వెళు తున్నారే తప్ప ఇది ప్రభుత్వ ఆస్తి దీనిని కాపాడాలని ఏ అధికారి కూడా చొరవ చూపలేదు రాజకీయ నాయకులు, అధికారులు కలిపి ఈ వ్యవహారం చక్క బడుతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడు చాలున అధికారులే చోద్యం చూస్తే ఎవరు కాపాడుతారని ముక్కుపైన మండల ప్రజలు వేలుసు కుంటున్నారు.

వాగులు, వంకలను పరిరక్షించండి

జేపీ రాజు వాగులు వంకలను పరిరక్షించాలని వెలిగండ్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న 346 సర్వే నంబర్లో ఉన్న వాగు ఆక్రమణకు గురవుతుందని ఎంఆర్పిఎస్ నాయకులు జేపీ రాజు ఎమ్మార్వో చిలకల నారాయణరెడ్డికి అక్రమనకు గురికాకుండా కాపాడాలని గురువారం మోరాండం అందజేశారు, ఆయన మాట్లాడుతూ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శుక్రవారం తెల్లవారుజాము నుండి పనిని చక్కబట్టారు. ఎందుకు చేస్తున్నారని కూలీలను అడగగా అధికారులకు

ఎమ్మార్వోకి అర్జీ అందజేస్తున్న జేపీ రాజు

తెలియజేశారని మమ్మల్ని పనులు చేయమన్నారని అందుకే చేస్తున్నామని తెలియజేశారని ఆయన తెలిపారు.

ఎమ్మార్వో వివరణ: ఎమ్మార్వో చిలకల నారాయణరెడ్డిని అడగడానికి విలేకరి ఫోన్ చేసినప్పటికీ ఆయన ఫోను అందుబాటులోకి రాలేదు వీఆర్వో అడగగా పని ఆపమని తెలిపారు.

వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు బలరాం కాలనీలోని ఉషోదయ వృద్ధాశ్రమంలో బికాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది షేక్ కరీముల్లా మాట్లాడుతూ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కోటమ్మ ఎంతో వ్యయ ప్రయాసలతో వృద్ధా శ్రమాన్ని నిర్వహిస్తున్నదని, 20 మందికి పైగా వృద్ధులు ఆమె సంరక్షణలో ఉన్నారని, వారికి ఇతోదికంగా తోడ్పాటు అందించడానికి నిత్యవసరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కవి కరిముల్లా ఖాన్ మాట్లాడుతూ అద్దె గదిలో వచ్చి గత 18 సంవత్సరాలుగా వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నదని, ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో జాసుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్, విద్యావేత్త దారా మోహన్ రావు, శివ, ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రతినిధి అర్షద్, కరీముల్లా పాల్గొన్నారు.

'పేస్' అధ్యాపకునికి డాక్టరేట్

షరీఫ్‌ను అభినందిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగపు అధ్యాపకులు జబీహుల్లా షరీఫ్ చెన్నైకు చెందిన సవిత యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించారు. ఎక్సపర్‌మెంట్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ అల్రిజియా జూలిబ్రిస్సిన్ ఫైబర్ రీఇన్‌ఫోర్స్‌డ్ ఎపాక్సీ కాంపోజిట్స్ అనే పరిశోధనకు షరీఫ్ డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ ఎస్ మధు గైడెన్స్‌లో షరీఫ్ ఈ పరిశోధన కొనసాగించారు. ఈసందర్భంగా షరీఫ్ పేస్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి, ఏఓ రమణబాబు, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, మెకానికల్ విభాగాధిపతి జి.కొండయ్య అభినందించారు.

గృహ నిర్మాణాలపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో "ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం" క్రింద ఇండ్ల నిర్మాణంలో "సెంట్రల్ సాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ" వారు అమోదించబడ్డ ప్రమాణాలను మెజారిటీ లబ్ధిదారులు అందుకోలేకపోవడానికి కారణాలు, అక్రమాలు అరికట్టుటకు, అనర్హ లబ్ధిదారుల ప్రయోజనాల నివారణకు ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయక మంత్రి ఆర్.కె.సింగ్ సమాధానిమిస్తూ దేశంలో అన్ని అర్హతలు కలిగిన పట్టణ లబ్ధిదారులకు అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఉండే పక్కా గృహాలు కల్పనకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు "పి.యం.ఏ.వై. అర్బన్ హౌసింగ్ ఫర్ ఆల్ మిషన్" పథకాన్ని 2015 నుండి అమలుచేయుచున్నదని, దీని క్రింద కేంద్రం రాష్ట్రాలకు ఆర్థిక సాహాయం అందిస్తుందని తెలిపారు. కుటుంబంలో ఎవరికీ పక్కా గృహం లేనివారు, 3 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారు మరియు స్వంత స్తలం ఉన్న వారు ఈ పథకం క్రింద అర్హులని మరియు మొత్తం గృహాల లబ్ధిదారుల జాబితాలతో ప్రతిపాదనలను రాష్ట్రాల ముఖ్య కార్యదర్శుల ఆధ్వర్యం లోని స్టేట్ లెవెల్ సాంక్షనింగ్ మరియు మానిటరింగ్ కమిటీలు మంజూరుకు కేంద్ర కమిటీకి పంపుతాయని తెలిపారు. రాష్ట్రాల కోరికపై మంజూరు కాబడిన లబ్ధిదారులను కలపడం, తీసివేయడమనేది ఎప్పటికప్పుడు జరుగు తుందని, దీని అమలుకు సంబంధించిన అక్రమాలు, ఫిర్యాదులు, ప్రాతినిధ్యాలు అన్నిటిని సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్ అండ్ మానిటరింగ్ సిస్టం, ఆయా రాష్ట్రం, పట్టణ స్థాయిలలో పరిశీలించి పరిష్కరించబడతాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

కంది దిగుబడి తగ్గింది - ఏవో

విశాలాంధ్ర-అర్థవీడు : మండలంలో కంది దిగుబడి తగ్గిందని ఏవో ఎస్‌కె మహమ్మద్ తెలిపారు. అర్థవీడులో శుక్రవారం కంది పంటలో పంట కోత ప్రయోగం నిర్వహించి దిగుబడులు అంచనా వేశారు. ఎకరానికి 34 కిలోలు మాత్రమే దిగుబడులు వచ్చాయని తెలిపారు. మండోస్ తుఫాన్ కారణంగా పూత రాలిపోవడం, వెర్రి తెగులు సోకడం కారణంగా దిగుబడులు తగ్గాయని స్పష్టం చేశారు. ఏఐసి కంపెనీ సూపర్ వైజర్ వజ్రమ్మ, విఏఏ పాల్గొన్నారు.

బైకు కిస్తీలు కట్టలేక యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : బైకు కిస్తీలు కట్టలేక ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు రవి నాయక్ (29) ఫైనాన్స్‌లో బైక్ తీసుకున్నాడు. కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులతో బైకు ఫైనాన్స్ కట్టడం లేదు. బైకు ఫైనాన్స్ సిబ్బంది కిస్తీలు కట్టడం లేదని ఒత్తిడి చేయడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. యర్రగొండపాలెం ఎస్సై కోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాను, చాపలు బహూకరణ

విశాలాంధ్ర-అర్థవీడు : స్థానిక ఎస్సీ పాలెంలోని అంగన్వాడీ కేంద్రానికి బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు దాసరి యోబు సీలింగ్ ఫ్యాన్, చాపలు బహూకరించారు. వీటిని సర్పంచ్ మునగాల వసంతమ్మ, తహసీల్దార్ రవిబాబు అంగన్వాడీ టీచర్ దాసరి సునీతకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం చిన్నారులకు యోబు చేసిన సాయం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురునాయకులు పాల్గొన్నారు.

సైడ్ కాలువ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-కంభం : కంభంలో చిన్న మస్జిద్ ప్రక్కన సైడు కాలువ నిర్మాణానికి భూమిపూజ నిర్వహిచడం జరిగింది. ఈ కాలువ ఎప్పుడో నిర్మాణం జరగవలసింది కానీ ఇప్పుడు ప్రారంభమైనదని ఆ వీధి వాసులు హర్షం వ్యక్తం చేశారు. కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య మాట్లాడుతూ సైడ్ కాలువ నిర్మాణానికి మండల పరిషత్ నిధులు ఆరు లక్షలతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. కో ఆప్షన్ మెంబెర్ సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ ఈ సైడు కాలువ చాలా రోజుల నుండి నిర్మాణం చేయాలని ఉంది కాని ఆ అవకాశం ఈ ప్రభుత్వంలో జరుగుతుంది. ఈ నిర్మాణం జరగడం చాలా ఆనందంగా ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీటీసీ రామ్మూర్తి, ఎంపీటీసీలు ఎస్‌ఎండి రఫీ, ఇమ్మడి నాగరాజు, సర్పంచ్ పల్నాటి బోడయ్య, వైస్ సర్పంచ్ సయ్యద్ ఖాసీం, కో ఆప్షన్ మెంబెర్ సయ్యద్ సలీమ్, గ్రామ పంచాయితీ ఈఓ దేవరశెట్టి బ్రహ్మయ్య,పంచాయతీ సెక్రటరీ షేక్ ఖాదర్ వలి, మాజీ కో ఆప్షన్ మెంబెర్ సయ్యద్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ జాకిర్, వార్డ్ మెంబెర్ మునవర్ అలీ, బేగ్, డిష్ మున్న, జి క్రిష్ణ, వేల్పుల చిట్టి, వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర-అర్థవీడు : ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ రవిబాబుకు సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. స్థానిక ఎస్‌సి పాలెంలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమితి వ్యవస్థాపకులు దాసరి యోబు ఆధ్వర్యం వహించారు. సర్పంచి వసంతమ్మ, రీ సర్వే డిటి నాయబ్. హుస్సేన్, మాజీ ఎంపీడీవో బషీర్ వ్యవసాయ రైతు కమిటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, కోఆప్షన్ సభ్యులు జిలాని, నాయకులు రఘు, అంగన్వాడి కార్యకర్త సునీత, ఆయమ్మ ముందా మరియమ్మ, బహుజన నాయకులూ పార్శా మహేష్, కాటమాల దానం పాల్గొన్నారు.

ఈకేవైసీ నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని హుస్సేన్ పురం పంచాయతీలో ఎమ్మార్వో చిలకల నారాయణరెడ్డి ఈ క్రాఫ్ నమోదు చేసుకున్న పంటలను ఏవో రంగా కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం పరుగులోని పెరుగుపల్లి, హుస్సేన్‌పురం గ్రామల రైతులు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నవీన్ విఏఏ షారుక్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండల కేంద్రంలోని నవ్యాంధ్ర అగ్రికల్చరల్, శ్రీ వెంకటలక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు అండ్ పురుగు మందుల దుకాణాలపై శుక్రవారం విజిలెన్స్ డీఎస్పీ అశోక్ వర్ధన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు దుకాణాలలో యూరియా ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని నిర్ధారించి శ్రీ వెంకటలక్ష్మీ దుకాణంలోని 30 బస్తాల యూరియాను సీజ్ చేసి 6(ఎ) కింద కేసు నమోదు చేశారు. నవ్యాంధ్ర అగ్రికల్చరల్ దుకాణంలోని రూ. 3, 25, 750ల విలువ గల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. అశోక్ వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ ఆదేశాల మేరకు ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ సూచనతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఆయన ఎరువుల దుకాణాల డీలర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఓ ఎం ఉమాపతి, ఏఈ చిరంజీవి, హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్ సురేష్, చెన్న కృష్ణ, మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ పాల్గొన్నారు.

పీడీపీఎఫ్ రుణ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- చైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా పర్మినెంట్ ఫండ్ నిధి లిమిటెడ్ అందిస్తున్న రుణ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ చైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక కోర్టు సెంటర్‌లోని మాత శిశు వైద్యశాల ఎదురుగా ఉన్న పీడీపీఎఫ్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సంస్థ చైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఏడాది కాలంలో రూ.15 కోట్ల డిపాజిట్లు, రుణాలు ఇచ్చామన్నారు. పిడిపిఎఫ్ డిపాజిటర్లు సభ్యుల శ్రేయస్సు, సామాజిక అభ్యుదయం, సంక్షేమం వంటి ఉన్నత లక్ష్యాలతో పనిచేస్తుందన్నారు. రికరింగ్ డిపాజిట్ లపై 9 శాతం వార్షిక వడ్డీ ఇస్తున్న ఏకైక సంస్థ అని తెలిపారు. సేవింగ్ ఖాతాలపై నెలవారీ వడ్డీ 7.5% ఇస్తున్నామన్నారు. బంగారు రుణాలపై ఎలాంటి అపరాధ వడ్డీ వసూలు చేయటం లేదని, గ్రాము కు రూ. 4వేలు రుణం సులభ వడ్డీతో జారీ చేస్తున్నామన్నారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కలల సహకారానికి బంగారు నగల కొనుగోలు కోసం వాయిదా పద్ధతి పై రుణాలు అంద జేస్తున్నామన్నారు. సులభ వడ్డీ పై తాకట్టు రుణాలు మంజూరు చేస్తామన్నారు. సంస్థ డైరెక్టర్ కె సుబ్బారావు మాట్లాడుతూ సంవత్సర కాలంలో రూ.15 కోట్ల డిపా జిట్లతో పాటు బంగారు రుణాలు మర్టిగేజ్ రుణాలు, వాహన రుణాలు, గృహ రుణాలు అందజేశామన్నారు. సంస్థ

పోతినేనిని అభినందిస్తున్న నల్లూరి వెంకటేశ్వర్లు

సేవలను జిల్లా ప్రజలందరూ వినియోగించు కోవాల్సిందిగా ఆయన కోరారు. సంస్థ పెద్దలు రాష్ట్ర ఏపీ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు అధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు పిడిపిఎఫ్ ఛైర్మన్‌గా ఏడాది పూర్తి చేసుకున్న పోతినేని వెంకటేశ్వర్లును, డైరెక్టర్లును అభినందించారు. బ్యాంక్ మేనేజర్ టి.రమణయ్య డైరెక్టర్లు, పోకూరి వెంకటే శ్వరరావు, బాలాజీ తిరుపతిరావు, రిటైర్డ్ ఎంఈఓ మన్నం హనుమంతరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ పాటిబండ్ల వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కారుమంచి సుబ్బారావు, వృద్ధాశ్రమం సెక్రటరీ శివ నాగేశ్వరరావు, గోనుగుంట్ల పిచ్చయ్య, సూరాని వెంకటస్వామి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు అండగా ఉండాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామంలోని రైతులకు అండదండగా ఉంటూ తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం గ్రామ వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వ్యవసాయ సహాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను

ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, అందరూ లబ్ధి పొందే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. వీలుంటే వ్యక్తిగతంగా రైతుల వద్దకు వెళ్లడం, రైతు భరోసా కేంద్రాలకు పిలిపించి వారికి అన్ని విషయాలు వివరించాలని ఆయన తెలిపారు. ఈ క్రాప్ పంట నమోదు, ఈ కేవైసీ చేయించడం, పిఎం కిసాన్‌కు సంబంధించిన యాప్‌ను పూర్తి చేయడం, పొలంబడి, తదితర కార్యక్రమాలలో వారికి మంచి సలహాలు ఇవ్వడం ఇలాంటి వాటిలో బాధ్యతాయుతంగా పనిచేసి, పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన తెలిపారు. ఫిబ్రవరి నెలలో రైతులకు సంబంధించిన పథకాలను గురించి వారికి వివరించాలని ఆయన తెలిపారు. రైతులు ఉదయం 9 గంటల లోపు సాయంత్రం 5 గంటల తర్వాత ఇళ్ల వద్ద ఉంటారని అప్పుడు మాత్రమే వారిని కలిసి అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సుమ, ప్రకృతి సాగు మండల ఇన్చార్జ్ నరసింహులు, రైతులు, అడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాల బాలికలకు 'వైఎస్సార్ కంటి వెలుగు'

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంతో బాల బాలికల్లో కంటి వైద్యం మెరుగుగా లభించినట్లు అవుతుందని మండల ఉపాధ్యక్షులు యిడమ కంటి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 3 విడతగా బాలికలకు కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం తాళ్లూరు ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు కంటి చూపు చాలా ప్రధానమైనదని దీనిని గుర్తించి వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వారికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు ఉచితంగా అందించి మెరుగైన కంటి చూపుకు కారణం అవడం సంతోషదాయకమన్నారు. సెల్ ఫోన్లను అధికంగా చూడకుండా కంటి చూపును కాపాడుకోవాలని ఆయన బాలికలకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలకు

చెందిన 40 మంది బాలికలకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే యుగ కీర్తి ,మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, తాళ్లూరు-2. ఎంపీటీసీ వై ప్రభుదాసు, వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి, మల్కాపురం సర్పంచ్ ఎస్కే కాలేశా వలి, ఎంఈఓ జి సుబ్బయ్య, ఈఓఆర్‌డి ప్రసన్నకుమార్, కస్తూరిబా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ సుజిత, వైద్య సిబ్బంది, వైద్య సహాయ సిబ్బంది, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థులు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకుండా ఉండాలని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఈదర గ్రామంలో శుక్రవారం డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ నందు ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకున్నట్లయితే వ్యాధులు రావని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే మీ గ్రామములో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ వద్దకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఈ శిబిరంలో 45 మందికి వైద్య పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గౌస్ మున్నిసా. ఎంఎల్‌హెచ్‌పి దీప్తి. 104 డిఇఓ వెంకట ప్రసాద్. ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

సర్దుబాటు జాబితా విడుదల చేయాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ప్రకాశం జిల్లా శాఖ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ఎయిడెడ్ ఉపాధ్యాయుల సర్దుబాటు జాబితాను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని డిఇఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ఎపి టిజి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఎపిటిజి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత నెల రోజుల నుంచి మిగులుగా తేలిన ఎయిడెడ్ ఉపాధ్యాయులను గుర్తించి అవసరమైన ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన సర్దుబాటు చేయాలని ప్రొసీడింగ్స్ ఇచ్చారన్నారు. బాపట్ల డిఇఓ గత నెల ఆరవ తేదీన ప్రకాశం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి మిగులు ఉపాధ్యాయుల వివరాలు పంపించారన్నారు. కానీ నేటికీ ప్రకాశం జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది సీనియారిటీ జాబితా తయారు చేస్తూనే ఉన్నారన్నారు. జనవరి నెలలో 12 వ తారీఖున జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్‌ని కలిసి ఏపీటీజి నాయకులు వినతిపత్రం సమర్పించామన్నారు. 20వ తారీఖున ఏడి సురేఖతో చర్చలు

జరిపిపామన్నారు. 25వ తేదీన అనితా రోజ్‌తో సమస్యను వివరించామన్నారు. కానీ నేటికీ విద్యాశాఖ సిబ్బంది ఉపాధ్యాయుల సర్ ప్లస్ జాబితా విడుదల చేయలేదన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో చాలా పాఠశాలల్లో ఒకే టీచర్‌తో బోధన జరుగుతున్నది కనుక జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి మిగులుగా ఉన్న ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులను గుర్తించి ఒకే ఉపాధ్యాయులతో పనిచేయుచున్న ప్రభుత్వ పాఠశాలలకు సర్దుబాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.వెంకట్రావు, సి.హెచ్ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.